క్లుప్తంగా

కాపు సంఘ నాయకుడి మృతికి సంతాపం



రామకృష్ణ (ఫైల్)

మందస: నర్సింగపురం పంచాయతీ ఛత్రపురం గ్రామానికి చెందిన కాపు సంఘం నాయకుడు బచ్చల రామకృష్ణ (నెహ్రూ) సోమవారం ఆకస్మికంగా మరణించారు. ఉదయాన్ని ఛాతీలో నొప్పిరావడంతో కుటుంబ సభ్యులు పలాసలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించిందని వైద్యులు చెప్పడంతో ఇంటికి తీసుకువస్తుండగా మరణించారు. ఈయన మృతిపట్ల మందస వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, నర్సింగపురం సర్పంచ్ గేదెల పద్మనాభం, పార్టీ నాయకులు తమిరి శోభన్‌బాబు, కొయిల ఈశ్వరరావు సంతాపం తెలియజేశారు.

వైభవంగా చక్రధర పెరుమాళ్ డోలోత్సవాలు



కళాకారుల నృత్య ప్రదర్శన

కవిటి: బెజ్జిపుట్టుగలోని చక్రధరపెరుమాళ్ స్వామి డోలోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ, నిత్యదర్శనాలు జరగ్గా.. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఏకాహం భజన కాలక్షేపం జరిగింది. ఉత్సవాల్లో భాగంగా తాడికొండ సాయిరాం భాగవతార్‌చే హరికథా గానం ఆహూతులను అలరించింది. అలాగే బెజ్జిపుట్టుగ బార్లవీధి భక్తబృందం ఆధ్వర్యంలో సోంపేట నటరాజ నాట్యకళామండలి వారిచే జానపద నృత్య ప్రదర్శన వీనులవిందుగా సాగింది. అనంతరం కళాకారులు, గరుడ ధ్వజసంభ నిర్మాణానికి సహకరించిన బార్ల ధనంజయం దంపతులను నిర్వాహకులు సత్కరించారు.

కేంద్ర మాజీ మంత్రి పరామర్శ



గోవిందరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృపారాణి తదితరులు

కోటబొమ్మాళి: ఎలమంచిలి ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావు తండ్రి ఇటీవల మరణించారు. దీంతో అతని కుటుంబ సభ్యులను కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహనరావు సోమవారం పరామర్శించారు. వారి వెంట జిల్లా రైతుసలహా మండలి సభ్యుడు కవిటి రామరాజు ఉన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలని వినతి



తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కంచిలి: నువాగడ, కుంబరినౌగాం పంచాయతీల పరిధిలో నివసిస్తున్న గిరిజనులు 40 ఏళ్లుగా సాగుచేస్తున్న భూములకు సంబంధించి పట్టాలివ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాలిన నారాయణస్వామి కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ ఎస్.హైమావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు జాజిమొగ్గల తరిణి, నాగేశ్వరరావు, గిరిజనులు పాల్గొన్నారు.

వైశ్యసంఘ అధ్యక్షుడికి మంత్రి సత్కారం



దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న మంత్రి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ శ్రీకన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కోట్ని దుర్గాప్రసాద్‌ను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అభినందించారు. పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయం పరిధిలో వైశ్య సంఘం, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి దుర్గాప్రసాద్‌ను సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, సంఘ ముఖ్య సభ్యులు కొట్నీ విజయ్, మల్లా భాస్కరరావు, జామి నాని, కొంచాడ ఢిల్లీ, వైశ్యరాజు రాజు, తాతాసు కృష్ణ, మల్లా కృష్ణారావు, నాయకులు డబ్బీరు భవానీశంకర్, బదకల పులిరాజు, రోణంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

మందస: టీడీపీ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని మాజీ ఎంఎల్‌ఏ గౌతు శ్యామసుందర శివాజీ కోరారు. మందస పట్టణంలో సోమవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పని చేయాలన్నారు. నాయకులు జీకే నాయుడు, భావన దుర్యోధన, దుంకురు తిరుపతి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చూపిద్దాం

● మంత్రి సీదిరి అప్పలరాజు



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు, పక్కనే నర్తు రామారావు

కాశీబుగ్గ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తాచూపిద్దామని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస నియోజకవర్గ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కనీ్వనర్లు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలాసలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొదటి ప్రాధాన్యత ఓటు సుధాకర్‌కు వేయడంతోపాటు నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు వచ్చేటట్లు కష్టపడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. అలాగే స్థానిక సంస్థల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నర్తు రామారావుని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలు ముమ్ముందు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బలాన్ని చేకూరుస్తాయన్నారు. ప్రతిపక్ష టీడీపీని 2024 ఎన్నికల అనంతరం నామరూపాలు లేకుండా చేయడానికి ప్రతి వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకట్రావుదొర, పాలిన శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పుక్కళ్ల గురయ్య నాయుడు, పైల వెంకటరావు, అగ్గున సూర్యారావు, డొక్కరి దానయ్య, ఉంగ సాయికృష్ణ, ఉప్పరపల్లి దయ్‌కుమార్, కోత పూర్ణచంద్రరావు, మీసాల సురేష్‌బాబు, బోర క్రిష్ణారావు, ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకుడు హనుమంతు రాంమోహన్‌దొర, నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్య పాల్గొన్నారు.



హాజరైన నియోజకవర్గస్థాయి నాయకులు, వివిధ కేటగిరీల బాధ్యులు

అర్హులందరికీ సంక్షేమం చేరువ

● ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కాపుతెంబూరులో గృహసారథులు చెప్పిన సమస్యలు రాసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువయ్యేలా చూడాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. కాపుతెంబూరు, పెద్దలవునిపల్లి సచివాలయాల పరిధిలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు నిలిచిపోయి ఉంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి కుటుంబానికి మంచి చేస్తున్న ముఖ్యమంత్రిని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని.. ఆ దిశగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు పోలాకి మోహనరావు, అట్టాడ శ్రీనివాసరావు, తెంబూరు ఎంపీటీసీ సభ్యుడు లవునిపల్లి ధనరాజ్, జగనన్న సచివాలయ కన్వీనర్ల మండల చైర్మన్ జడ్యాడ జయరాం, నాయకులు కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, తమిరె పాల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి చంద్రబాబు



మాట్లాడుతున్న తిలక్

కోటబొమ్మాళి: రైతుల వ్యతిరేకిగా చంద్రబాబు ముద్రపడ్డారని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులతో సహా అందరినీ ఆయన మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ మనుగడ పూర్తిగా కనుమరుగవుతోందన్నారు. కోటబొమ్మాళిలో విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామంలోనే రైతులకు ఎరువులు అందిస్తున్నారన్నారు. రైతు భరోసా సాయం, ఆర్‌బీకేల ద్వారా ధాన్యం సేకరించి సకాలంలో సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో ప్రచార ఆర్భాతం తప్పితే రైతులతోసహా ఎవరికీ మేలు జరగలేదన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.మసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, తర్ర రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించాలి

● జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



ఇచ్ఛాపురం రూరల్: పట్టభద్రులకు కరపత్రం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కవిటి: ఎన్నికల ప్రచారంలో లక్ష్మణరావు, యుగంధర్ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. బూర్జపాడు పంచాయతీలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన ఆమె పట్టభద్రులను స్వయంగా కలిసి కరపత్రాలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరచిన సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జి ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు పాల్గొన్నారు.

●సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు ఆధ్వర్యంలో కొళిగాం, పాయితారి, కీర్తిపురం పంచాయతీల్లో పర్యటించి పట్టభద్రులను కలసి ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. సర్పంచ్‌లు సంతోష్‌కుమార్ మండలా, వలపల రంజిత, లలితా ప్రియా నాయక్, లోపింటి దీనబంధురెడ్డి, కారంగి మోహనరావు, బతకల మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు సుధాకర్‌కే తొలి ప్రాధాన్యత ఓటు

కవిటి: ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. కవిటి పాయింట్‌ఆఫ్ కాంటాక్ట్ టీమ్ సభ్యుడు పూడి లక్ష్మణరావు, జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ జల్లు యుగంధర్ నేతృత్వంలో కవిటిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని కలిసి సీతంరాజు సుధాకర్‌ను తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మండల కోఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్, పి.సీలాచలం, దుద్ది ధర్మారావు, పిన్నింటి జయరావు, దేవాడ దుర్యోధన పాల్గొన్నారు.

కంచిలి: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. నేతలు వజ్జ మృత్యుంజయరావు, కొణపల సురేష్, డాక్టర్ జగబంధు దొళాయి, పాలిన చిరంజీవులు పాల్గొన్నారు.

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషిచేయాలని మండల బూత్ కమిటీ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, కోరారు. గ్రామాల్లో పర్యటించి ఓటర్లను కలిశారు. గొల్లగండి సర్పంచ్ నాగం భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు మద్దు ఈశ్వరరావు ఉన్నారు.

సైనిక్ స్కూల్‌కు గౌతమి ఎంపిక



టెక్కలి: టెక్కలి పట్టణానికి చెందిన పొన్నాడ గౌతమి కోరుకొండ సైనిక్ పాఠశాలకు ఎంపికైంది. ఆరో తరగతిలో ప్రవేశానికి జనవరి నెలలో నిర్వహించిన పరీక్ష ఫలితాలు ఇటీవల వచ్చాయి. విద్యార్థిని తండ్రి పి.నిరంజన్ రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తుండగా, తల్లి శాంతిసాధన గృహిణి.

50 ఏళ్ల సేవలకు సత్కారం



విశ్వనాథాన్ని సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గలో లయన్స్ క్లబ్‌ను స్థాపించి 1972లో స్థాపించి 51 సంవత్సరాలుగా నిర్విరామంగా వివిధ సేవలందించిన పి.డి.జి. లయన్, మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథంను క్లబ్ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే క్లబ్‌లో చేరి 20 సంవత్సరాలుగా సేవలందించిన లయన్ వజ్జ బాబూరావు చొక్కాకు లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెస్టేజియస్ లాపెల్ పిన్‌ని విశ్వనాథం తగిలించారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రుడు కణితి హేమాచలం క్లబ్‌లో చేరారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నెమలిపురి అప్పారావు, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, కోశాధికారి వీరఘట్టం వెంకటరావు, సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి, డోకి రామారావు, పైల జవహర్, పీవీ సతీష్, పీవీ శ్రీపద్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని మృతి విచారకరం

కాశీబుగ్గ: వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రీతి మృతి విచారకరమని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిల వినోద్ అన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు ఉన్నా నిష్ప్రయోజనంగానే ఉన్నాయన్నారు. ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

స్ఫూర్తిపై విద్యార్థులకు అవగాహన

సంతబొమ్మాళి: దండుగోపాలపురం, యామలపేట, ఆకాశలక్కవరం పాఠశాలలో శ్రీకాకుళం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్ఫూర్తి చైతన్య అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రస్తుత తరుణంలో యువతలో నేర ప్రవృత్తి పెరిగిపోతున్న తరుణములో వాటికి దూరంగా ఉండేలా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించినట్టు సంబంధిత అధికారులు తెలిపారు. పది మంది పోలీసులు బృందంగా ఏర్పడి విద్యార్థులతో సమావేశం అయ్యారు. నౌపడ ఏఎస్‌ఐ చంద్రరావు, ప్రధానోపాధ్యాయులు పి.జానకీరామయ్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఎల్లమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలన

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరగనున్న జామి ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు వచ్చే ప్రాంతాలు సక్రమంగా తయారు చేయాలని, మంచినీటి, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, కాశీబుగ్గ సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్ ఉన్నారు.

కబడ్డీ పోటీలకు మకరాంపురం విద్యార్థిని ఎంపిక



కంచిలి: మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కె.లాస్య రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కబడ్డీ పోటీలలో ఆడేందుకు అర్హత సాధించింది. డిసెంబర్ నెలలో జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగినటువంటి జిల్లాస్థాయి పోటీలో అండర్-14 విభాగంలో ఉత్తమ ఆటను కనబర్చింది. దీంతో ఫిబ్రవరి 27 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు చిత్తూరు జిల్లా నగరిలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆడేందుకు ఎంపిక చేశారని ఉపాధ్యాయుడు ఎం.డి.వజీర్ తెలిపారు.

కలెక్టర్ దృష్టికి సమస్యలు

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలోని సమస్యలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందనలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ దృష్టికి తీసుకెళ్లినట్టు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలక్రిష్ణ యాదవ్ తెలిపారు. వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని కోరినట్టు పేర్కొన్నారు.

జైభీమ్ సేన పలాస కన్వీనర్‌గా దుర్యోధన

కాశీబుగ్గ: పలాస జైభీమ్ సేన మండల కన్వీనర్‌గా కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు బోకర దురోధన మాస్టార్, కోకన్వీనర్‌గా పలాస పట్టణానికి చెందిన వ్యాపారి తివడాన శంకరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి కమిటీ సభ్యులు అభినందించారు.

పాడిరైతుకు పరిహారం అందజేత

కంచిలి: మకరాంపురం గ్రామంలో విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న వజ్జ సత్యం పాడి ఆవు ఇటీవల మృతి చెందింది. దీంతో పాడి పశువుల సంక్షేమం కింద మంజూరైన రూ. 28 వేల పరిహారం చెక్కును బోర్డు డైరెక్టర్ ఆరంగి రమణ, గ్రూప్ లీడర్ వజ్జ త్యాగరాజుల చేతులమీదుగా బాధిత పాడి రైతు సత్యంకు అందజేశారు.

నేటి సమావేశానికి తరలిరండి

కంచిలి: జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన బుధవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు, గ్రాడ్యుయేట్ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌లతో జరిగే సమావేశానికి నియోజకవర్గానికి చెందిన నాయకులు హాజరు కావాలని నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కోరారు. ఉదయం 8 గంటలకు కొర్లాం జంక్షన్ వద్దకు నాయకులు చేరుకోవాలని సూచించారు.

బీమా చెక్కు అందజేత

వజ్రపుకొత్తూరు: ఉద్దాన గోపినాథపురం పంచాయతీ ఉద్దాన మోళియపుట్టి గ్రామానికి చెందిన బత్సల కామారావు ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. ఇతని కుటుంబ సభ్యులకు సర్పంచ్ కర్ని శ్రీను, గ్రామీణ వికాస్ బ్యాంక్ పూండి శాఖా మేనేజర్ డి.మహేష్ చేతుల మీదగా పీఎం జీవిత జ్యోతి బీమా యోజన పథకం ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును అందించారు.

కరాటే పోటీల్లో విద్యార్థికి బంగారు పతకం

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం హైస్కూల్ విద్యార్థి కూటికుప్పల శ్యామ్‌కుమార్ ఈ నెల 24న విశాఖపట్నంలో ఎస్.ఎస్.కె.ఎన్. జాతీయ కరాటేసంస్థ వారు నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు. త్వరలో గోవాలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్టు హెచ్‌ఎం నూక లక్ష్మణరావు తెలిపారు.

ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

కాశీబుగ్గ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.మురళీ, కె.శ్రీనివాస్‌రావు కోరారు. కాశీబుగ్గ ప్రభుత్వ వసతి గృహంలో నియోజకవర్గ ఏఐవైఎఫ్ కమిటీ ఎన్నికను సోమవారం నిర్వహించి మాట్లాడారు. అధ్యక్షుడిగా హరికృష్ణ, కార్యదర్శిగా జె.వెంకటరమణను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సోమవారం ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రబీన్‌కుమార్ పాఢీ పర్యవేక్షించారు.

మంత్రి పరామర్శ

వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు మద్దు పరమేశ్వరి భర్త రాంప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో వారి కుటుంబ సభ్యులను మంత్రి సీదిరి అప్పలరాజు సోమవారం రాత్రి పరామర్శించారు.

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు తల్లి నర్సమ్మ ఇటీవల మరణించారు. దీంతో కేశవరావు కుటుంబాన్ని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పరామర్శించారు.

వాహనాల తనిఖీ

టెక్కలి రూరల్: వాహనదారులు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని టెక్కలి ఎస్‌ఐ ఎల్.రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ జంక్షన్ వద్ద సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు.

ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్

కవిటి: మడియారపుట్టుగ యూపీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.

ఇచ్ఛాపురం రూరల్: భారతదేశ ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సర్ సీవీ రామన్ అని ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కొళిగాం ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

మందస: సైన్స్ మానవ అభివృద్ధికి దోహదం చేస్తుందని వక్తలు అన్నారు. కుంటికోటలోని కె.నారాయణ హైస్కూల్‌లో నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు.

విజయానికి కృషి



మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

టెక్కలి: రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు టీడీపీకి మద్దతు పలుకుతున్నారన్నారు. సమావేశంలో ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.రవికుమార్, నాయకులు బెందాళం అశోక్, జి.శిరీషా పాల్గొన్నారు.

చర్చ లేకుండానే ముగిసిన మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ దానయ్య

మందస: మందస మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఎటువంటి చర్చల్లేకుండా సమావేశం ముగిసింది. ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున సమావేశాన్ని కేవలం కోరంతోనే సరిపెట్టడం జరిగిందన్నారు. కోడ్‌ను ప్రతి ఒక్కరూ గౌరవించి అమలుకు సహకరించాలన్నారు. పార్టీలకతీతంగా ఎన్నికల కోడ్ ఉంటుందన్నారు. గత సమావేశాన్ని నిర్వహించి ఈ నెల 28వ తేదీతో మూడు నెలలు పూర్తి కావస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే మూడు నెలల్లోగా సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉండడంతో తప్పని పరిస్థితుల్లో నిర్వహించినట్టు వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు అగ్గున్న సూర్యారావు, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, తహసీల్దార్ బడే పాపారావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా, ఎన్నికల కోడ్ ఉందని ముందుగానే తెలుసుకున్న కొంతమంది అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు.

కల్వర్టు పనులు వేగవంతం చేయాలి



కల్వర్టు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ, జెడ్పీటీసీ సభ్యురాలు వాణి తదితరులు

టెక్కలి: స్థానిక సంతోషిమాత ఆలయం వద్ద వరద నీటి ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేస్తున్న రహదారి, కల్వర్టు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గుత్తేదారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పనులను సోమవారం పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేసిన కల్వర్టు పనులు సక్రమంగా చేయకపోవడంతో వర్షం పడిన ప్రతీసారి ఈ ప్రాంతం పూర్తిగా వరదమయంగా మారేదని గుర్తు చేశారు. అటువంటి ఇబ్బందుల్లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా కల్వర్టును పునః నిర్మాణం చేస్తున్నట్టు దువ్వాడ చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలంతా సహకరించాలని కోరారు. రానున్న ఆదివారం నుంచి ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించే విధంగా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. పరిశీలనలో జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు వి.శ్రీధర్‌రెడ్డి, పి.హేమలత, నాయకులు చింతాడ గణపతి, ఎస్.శంకర్, జి.అప్పలరెడ్డి, టి.ఆదినారాయణ, ఎ.రవికుమార్, టి.లోకేశ్వరరావు, గురివి నాయుడు, పి.రమణబాబు, ఎన్.సాబతో, ఎస్.మోహన్, బి.గోపాల్, ఆర్.కృష్ణారావు, ఎ.రాహుల్, డి.రంగబాబు, జి.తేజా, జి.కుశుడు, బి.తులసీరావు, డి.గోపి, ఎస్.బుడ్డు, తుపాన్‌రావు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, ఆర్‌అండ్‌బీ డీఈ రవికాంత్ ఉన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

● మండల సమావేశంలో ఎంపీపీ నీలవేణి



సమావేశంలో మాట్లాడుతున్న నీలవేణి

వజ్రపుకొత్తూరు రూరల్: వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఈశ్వరమ్మ సమక్షంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి నుండే ఎండలు మండుతున్నాయని.. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. సంబంధిత అధికారులు ముందస్తుగా నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వచ్చే నెల నాలుగో తేదీన అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కిడ్నీ వ్యాధి నివారణ కోసం నిర్వహించనున్న సీకేడీ పరీక్ష శిబిరాన్ని విజయవంతం చేయాలని వైద్యులు కోరారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు ప్రభుత్వం రాయితీలపై ట్రాక్టర్లను అందిస్తోందని.. ఆసక్తి కలిగిన రైతులు గ్రూప్‌లుగా చేరి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారులు కోరారు. సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీ వంక రాజు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

వజ్రపుకొత్తూరు: అమలపాడు పంచాయతీ పరిధి అంగవానిపేట గ్రామానికి చెందిన అంగ వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. అతని కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా తక్షణ సాయం రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని అతని కుటుంబానికి సర్పంచ్ దున్న రత్నం సోమవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, ఢిల్లీరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు అనుమతివ్వాలి



వినతులు స్వీకరిస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ మరికొంత మంది రైతుల వద్ద నిల్వలు ఉన్నాయని.. వీటిని కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని టెక్కలి మండలం బూరగాం సర్పంచ్ ఎల్.సంజీవరావు, రైతు జె.తిరుమలరెడ్డి, వేములవాడ, విశ్వనాథపురం గ్రామాలకు చెందిన రైతులు కోరారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిని సోమవారం కార్యాలయంలో నిర్వహించిన స్పందన విభాగంలో కలిసి విన్నవించారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీ పదో లైన్‌లో మంచినీరు, మురుగు కాలువల సదుపాయం కల్పించాలని మహిళలు కోరారు. కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. టెక్కలి కంద్రవీధి పిల్లిపాపయ్య కోనేరుకు ఆనుకుని నిర్మాణం చేసుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని పలువురు కోరారు.